విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరానికి | రు. 44–00 | రు. 58–00 |
| 6 నెలలకు | 22–00 | 29–00 |
| 3 నెలలకు | 11–25 | 14–50 |
| నెలకు | 3–75 | 5–00 |

VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

# విశాలాంధ్ర

703127

కండ్లను రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింప చేయును
దర్బారు కాటుక
(విలిష్టద్ద)
ఉత్పత్తి దారులు:
రాంబీర్ అండ్ కో.,
బొంబాయి-4
దర్బార్ గంధం. కుంకుమ తయారు చేయువారు



సంపుటి 19 సంచిక 282 || విజయవాడ 3—1—1970 శనివారం || 6 పేజీలు 12 పై.


# ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల సామరస్యానికి కేంద్రం కృషి

## హైదరాబాద్ రాగానే పరిశ్రమల శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 2

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలమధ్య సామరస్య సాధనకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషిచేస్తుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడిక్కడ స్పష్టం చేశారు.



విమానాశ్రయంలో కేంద్ర మంత్రితో, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. వి. గుండూరావు, కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి యూనస్‌సలీమ్, పార్లమెంటు సభ్యులు జె. వి. ముక్కారరావు, యింకా పలువురు విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

రాష్ట్రంలో అయిదు రోజులు వుండబోతున్న శ్రీ ఫక్రుద్దీన్ ఈరోజు హైదరాబాద్ వచ్చారు. విమాన వాశ్రయంలో మాట్లాడిన అనంతరం తెలంగాణా సమస్య పట్ల తన అవగాహనను వ్రవాహికి శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేస్తారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందించడం అన్నది సమస్య కీలకాంశమని ఆయన చెప్పారు. ఇందుకు అన్ని పక్షాల నాయకులు సహకరించాలని అన్నారు.

## కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం చర్చలు

### తెలంగాణా తదితర సమస్యలపై

న్యూఢిల్లీ, జనవరి 1

కేంద్ర మంత్రిత్వ శాఖల ఆంతరంగిక వ్యవహారాల సంఘం నేడిక్కడ సమావేశమై రాష్ట్రాల మాదాలో తాము ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి చర్చించింది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, హోం మంత్రి శ్రీ చవాన్‌లు కూడా ఈ సంవహనంలో పాల్గొన్నారు.

ప్రత్యేక తెలంగాణా, మండీషన్ భవిష్యత్తు, రాజధానులను రద్దుచేసే విధానంపై మాటోపాలలో రగులు జరుపుట, రాష్ట్రాల మధ్య ఏర్పడిన సరిహద్దు సమస్యలు గురించి కేంద్రం శ్వేతపత్రం కొన్ని నిర్ణయాలు తీసుకొనవచ్చని వున్నది.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం రద్దు కావడంతో ఉన్నట్టుండి కాగల సమస్యలను ఎదుర్కొనటాన్ని గూర్చి గూడా ఈ సంఘం చర్చించింది.

పి. డి. చట్టంక్రింద విడుదల కాబడిన నాగా తిరుగుబాటుదార్లను ఎదుర్కొనటంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దార్ఢ్యత వహించవలసి వుందని ఈ సంఘం భావించినట్లు తెలుస్తున్నది.

రాజభరణాల విషయమై మొరార్జీతో జనవరి 8 వ లేదీన కేంద్ర ప్రభుత్వం చిట్టచివరి సారిగా చర్చించ జరగనున్నది. పెట్టబోయే సవరణలకోసం చెల్లించి రాజభరణాలను రద్దుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలుస్తున్నది.

## కుజ్ నెట్‌సోవ్ పెకింగ్ చేరిక

### సరిహద్దు చర్చల పునఃప్రారంభానికై

మాస్కో, జనవరి 2

సోవియట్ ప్రభుత్వ డిప్యూటీ విదేశాంగ మంత్రి, చైనాతో తర్చలు జరుపుటకు సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడైన వాసిలీ కుజ్‌నెట్‌సోవ్ నేడు పెకింగ్ చేరుకున్నారని టాస్ వార్తాసంస్థ తెలిపింది.

పెకింగ్ విమానాశ్రయంలో కుజ్ నెట్ సోవ్‌ను కలుసుకున్నవారిలో చైనా ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు చెన్ చెంగ్ మెన్ వున్నాడు.

సరిహద్దు సమస్యలపై కి దారాలపాటు పెకింగ్‌లో చర్చల అనంతరం, మాస్కో వారాంతరం కుజ్‌నెట్ సోవ్ మాస్కో తిరిగివచ్చాడు. ఆయన ప్రతినిధివర్గంలో ఎనిమిది మంది వున్నారు. సుప్రీం సోవియట్ సమావేశానికి హాజరయేందుకు ఆయన మాస్కో వచ్చాడు.

పెకింగ్‌లో జరిగింగా ఏ తేదీన చర్చలు పునఃప్రారంభమౌతాయో తెలియలేదు.

## చర్చ లేకుండా ముగిసిన మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జనవరి 2

ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సమావేశమయిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఏ విషయాన్ని ప్రత్యేకించి చర్చించలేదు.

సమావేశానంతరం ప్రభుత్వ కార్యదర్శి శ్రీ యం. టి. రాజా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రత్యేకించి ఏ విషయాన్ని మంత్రివర్గం చర్చించలేదని అన్నాడు. సమావేశానంతరం కేబినేట్ మంత్రులందరూ సెక్రటేరియట్‌లో విందు ముగించుకుని, ఎవరి దారిన వారు పోయారు.

## రాష్ట్రంలో ధాన్యం సేకరణ నిబంధనలు సడలింపు

హైదరాబాద్, జనవరి 2

ధాన్య సేకరణలోని కొన్ని నిబంధనలను సడలించడానికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించిందని పౌర సరఫరా శాఖ మంత్రి శ్రీ ఎ సంజీవరెడ్డి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ తెలియ చేశారు.

ఈ మధ్య సంభవించిన తుపాను కారణంగా కరిగిన వంటల నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఈ నిర్ణయం చేసింది.

తుపాన్ల కారణంగా కరిగిన వంటల నష్టం కారణంగా ఈ సంవత్సరం ఇతర రాష్ట్రాలకు చేసిన బియ్యం ఎగుమతిలో కొంత భాగం తగ్గుతుందని మంత్రి ఎ. సంజీవరెడ్డి చెప్పాడు.

ధాన్యసేకరణ పరిధిగతంలోని ఈ పరిమితులు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు ఎంతో లాభపడతాయని కూడా ఆయన పేర్కొన్నాడు.

ఇంతవరకు ముసురు రంగు పెడిసోయిన ధాన్యంపైన పెనాల్టీలు విధించేవారు. కాని ఇప్పుడు ప్రవేశపెట్టిన ధాన్యసేకరణ విధానంలోని సడలింపులతో ఆ పెనాల్టీ రద్దు చేయడం జరిగింది.

ఆంతేగాక, ఇప్పుడు రైతు ఫుడ్ కార్పొరేషన్ ద్వారా పారిష్ అయిన బియ్యమే కాకుండా పట్టుబట్టిక కొంచెం తక్కువగా పారిష్ అయిన బియ్యాన్ని కూడా సేకరించేందుకు సమ్మతిస్తుంది.

ఈ మధ్య సంభవించిన తుపానువల్ల వరిపైర్లు విస్తృతంగా దెబ్బతిన్నాయి కాబట్టి మన రాష్ట్రంచేసే ఎగుమతిలో కూడా కొంత తగ్గుదల వుంటుందని మంత్రి వివరించాడు.

## ఆధికారవ్యామోహమే కాంగ్రెస్‌లో సంక్షోభానికి కారణం

### దాద్దాఖాన్ విమర్శ

విశాఖపట్నం, జనవరి 2

కాంగ్రెసు పార్టీలోని ప్రస్తుత సంక్షోభానికి కారణం 'అధికార వ్యామోహంతప్పమరేమీ కాదని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నేడిక్కడ చెప్పాడు.

రాజకీయాలలోని కాంగ్రెసు వాదులు కొందరు కాంగ్రెస్ గ్రూపులు ఏర్పాటును పరిష్కరించమని కోరగా ఆయన 'ఆ రెండు పక్షాల వ్యక్తిగత రాజకీయాలలో నేనెలా జోక్యం చేసుకునేది?' అని వ్యాఖ్యానించాడు.

గత రాత్రి ఇక్కడ ఈయనకు ఒక ప్రత్యేక మందం తన ఉపయోగంకోసం యివ్వగా ఆయన దానిని తిరస్కరించి నేల మీద పడుకున్నాడు.

## దర్శిదానికి కారణం పేదలే

డుండిగల్‌లో ఏర్పాటు చేసిన ప్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ ఖాన్‌ఖాన్ ప్రపంచంలో అన్ని మతాలూ దయ, ఔదార్యం, శాంతి, ప్రేమలను ప్రబోధిస్తున్నాయని అన్నారు. పరస్పర మతం హింసాత్మకాలను ప్రబోధించడాన్ని ఆమోదించవని కూడా ఖాన్‌ఖాన్ తెలియచేశాడు.

ఆ సభలో ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ ఇంకా ఇలా ప్రసంగించాడు.

"పేదరికాన్ని దుర్భర దారిద్ర్యం నుంచి మళ్ళించడానికి భగవంతుడు, హిందూ ముస్లిం ముఖ్యంగా ద్వేషాన్ని సృష్టించాడు. దీని వంతు తమ స్వార్థ ప్రయోజనాలకోసం ఇలా చేస్తున్నారు. మత కర్మలాలతోకాని, మరే కలహాలతోకాని దరిద్రాన్ని పోగొట్టలేరు.

ధనవంతుడు కొనుగోలించే దోపిడీకి వ్యతిరేకంగా ముస్లింలు హిందువులు ఏకం కండి. అత్యధిక సంఖ్యలో ఉన్న పేదలంతా ఏకమైతే దరిద్రాన్ని నిర్మూలించి ప్రభుత్వాన్ని ఎన్నుకోండి.

ఇరవై రెండేళ్ళ స్వాతంత్ర్యానంతరం కూడా దేశంలో దారిద్ర్యం తాండవమాడుతున్నందుకే దానికి కారణం పేదలే. తమ దుర్భర దారిద్ర్యాన్ని మరచి మీరుమీరు కలహించుకుంటూ కాలనరకంలో అష్టకష్టాలు పడుతున్నారు.

తర్వాత రూ. 2 వేల రూపాయల థైలీని శ్రీ ఖాన్‌ఖాన్ ముస్లిం (మార్క్సిస్టు, యమ్. ఎల్. ఏ) దాద్దాఖానీ గారికి బహూకరించాడు.


ఆధునిక సుల్తాన్



మిశ్రమ మంత్రివర్గాల ఏర్పాటుకు మురార్జీ సుముఖత - వార్త.

—By Agreement With Sankar's Weekly


# ఐక్యతా చర్చలకు బెంగాల్ మార్క్సిస్టుల షరతు

## బంగ్లా కాంగ్రెస్ ముందుగా క్షమాపణ చెప్పాలని శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా ప్రకటన

కలకత్తా, జనవరి 2

బెంగాల్ ప్రభుత్వం అనాగరికమూ, అటవిక మైన దని శ్రీ అజయ్ ముఖర్జీ, యితర బంగ్లా కాంగ్రెసు నాయకులు చేసిన ప్రకటనలకు క్షమాపణ చెప్పుకుంటే కాని, బెంగాల్ ఐక్య సంఘటన పార్టీలు జరపవలచిన ఐక్యతా చర్చలలో పాల్గొనబోమని మార్క్సిస్టు పార్టీ నేడు షరతు పెట్టింది.

ఐక్యసంఘటన పార్టీ అంతరంగ సహజీవనం మినహా యిన్నడు ఐక్యసంఘటన అంటూ బెంగాల్లో లేదని మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా నేడు వ్యతిరేకారితో అన్నాడు.

"పాత ఎద్దతో ఐక్యసంఘటన యిక కొనసాగదు. బంగ్లా కాంగ్రెస్ తన రాజీయ వైఖరి మార్చుకొని, చేసిన తప్పులు ఒప్పుకుంటేనే ఐక్యతా చర్చలు సాధ్యం" అని శ్రీ గుప్తా స్పష్టంచేశాడు.

మూడురోజులుగా జరిగిన మార్క్సిస్టుపార్టీ బెంగాల్ రాష్ట్రశాఖ్యవర్గ సమావేశం అనంతరం పత్రికాగోష్ఠిలో శ్రీ గుప్తా మాట్లాడుతూ. "ఐక్యసంఘటన ప్రభుత్వాలను ఆసమాయుడు వేస్తుంటే మార్క్సిస్టుపార్టీ సహించి ఊరుకోదని చెప్పాడు. ప్రస్తుత పెట్టుబడిదారీ విధ్వంసాన్ని నివారించడం మొదలు పెట్టాలి.

దిలీప్ చక్రవర్తి అనే ఆ యువకుడు, దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుండగా స్కూలోత్సవాలకు ఆమితంగా డబ్బు తగలెయ్యడం ఇక్క డ దగ్గర అని తీవ్రంగా విమర్శించాడు.

యువకుడు, డిగ్రీ తీసుకోకుండానే, బయటికి వెళ్ళిపోయాడు

"మాకు డిగ్రీలవద్దు ఉద్యోగాలు కావాలి" అంటూ పెండాళ్ళు, పెద్దలూ, లావలూ కూడా, యువకుడు వినాదాలు చేశారు.

## మాకు డిగ్రీలు వద్దు! ఉద్యోగాలు కావాలి!!

### స్నాతకోత్సవ సందర్భంలో విద్యార్థుల నినాదం

కలకత్తా, జనవరి 2

కాదవ్‌పూర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంగా నేడిక్కడ ఒక అనకిరకమయిన సంఘటన జరిగింది.

యూనివర్సిటీ వైస్‌చాన్సలర్, పెట్రోలియం రాజ్యమంత్రి, అయిన శ్రీ త్రిగుణసేన్ పట్టాలు యిస్తుండగా, ఎట్టకేలకు గుంపులుగుంపులు ఒక యువకుడు, మైక్రోఫోన్‌కి వచ్చి, ప్రస్తుత పెట్టుబడిదారీ విధ్వంసానికి నివారించడం మొదలు పెట్టాలు.

దిలీప్ చక్రవర్తి అనే ఆ యువకుడు, దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుండగా స్కూలోత్సవాలకు అమితంగా డబ్బు తగలెయ్యడం ఇక్క డ దగ్గర అని తీవ్రంగా విమర్శించాడు.

యువకుడు, డిగ్రీ తీసుకోకుండానే, బయటికి వెళ్ళిపోయాడు

"మాకు డిగ్రీలవద్దు ఉద్యోగాలు కావాలి" అంటూ పెండాళ్ళు, పెద్దలూ, లావలూ కూడా, యువకుడు వినాదాలు చేశారు.

## పంజాబ్‌లో చండీఘర్ విలీనం వార్తలు అబద్ధం

### ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 2

చండీఘర్‌ను పంజాబ్‌కు అప్పగించడం జరుగుతుందని ఎగిశ్లో వస్తున్న ప్రకటనలు నిజంలేవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభ హరియానా పార్లమెంటు సభ్యులతో చెప్పి వివరాలు తెలుస్తున్నది.

పార్లమెంటు సభ్యులు శ్రీ రణధీర్‌సింగ్, దర్బీర్‌సింగ్, గజాజ్‌సింగ్, ఎమ్. ఆర్. శర్మ, నేకీం, గార్గ్ శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని, ఈ విషయం పట్ల తమ ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి నిర్విణంగా, ఈ వార్తను ఖండించినట్లు తెలుస్తున్నది.

చండీఘర్ సమస్య విషయంలో, రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్ తోక్కం కలుగజేసుకోవాలని కూడా, యీ పార్లమెంటు సభ్యులు శ్రీమతి ఇందిరాగాంధీని కోరినట్లు తెలుస్తున్నది.

## ముస్లింల భారతీయకరణకు అర్థమేమిటి?

### జనసంఘం నికి ఫక్రుద్దీన్ సూటి ప్రశ్న

హైదరాబాద్, జనవరి 2

ముస్లింలను భారతీయకరణ చేయాలన్న జనసంఘం నినాదాన్ని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడిక్కడ ఖండించారు. వారినెలా భారతీయకరణ చేయాలని వారు భావిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. ముస్లింలు మతం మార్చుకోవాలని వారు కోరుతున్నారా? లేక వారు తమ మాతృభాషను వదులుకోవాలని కోరుతున్నారా? అని అహ్మద్ ప్రశ్నించారు.

మక్కా మసీదులో ముస్లింల సభలో మాట్లాడుతూ అహ్మద్ యింకాయిలా చెప్పాడు.

గతాదిసహస్యాల్ని కాపాడాలని దేశంలోని కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని ఈ లక్ష్య సాధనకు హిందూ ముస్లింలమధ్య వారు ఘర్షణలు సృష్టిస్తున్నారని చెప్పాడు.

భారతదేశంలోని ముస్లింలు భారతీయ కరణపొంది తమంతట తాముగా ఇతరులలో కలిసిపోవాలని ఈ శక్తులు కోరుతున్నాయి. ఈ సూచన హాస్యాస్పదమైన దేగాక దుర్బుద్ధితోకూడింది. ముస్లింలు దాతీయులు, కాదని, వారిని అనుమానంతో చూడాలని దీనిని ప్రచారంగా వాడుకుంటున్నారు.

ముస్లింలపై అనుమానాలను సృష్టించి, భారతదేశంలో జీవిస్తున్న ముస్లింలు, ఇతర అనేక కులాలమధ్య అగాధం సృష్టించడానికి ప్రయత్నించేవాళ్ళు "దేశద్రోహులు" అని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పాడు.

దేశంకొరకు ఏమి చేయడానికైనా ముస్లింలు ఎన్నడూ వెనుకాడలేదన్న చారిత్రక సత్యం ప్రజలకు తెలుసునని, భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన యుద్ధంలోను ఇది ఋజువు పడిందని ఆయన తెలిపాడు. ముస్లింలు తమ మతం, భాష మార్చుకోవడానే భారత దేశంతో మిళిత మిళితం కలిసి దేశ సంస్కృతికంకొరకు పనిచేస్తారన్నాడు.

ముస్లింలు ఉబుద్ధులంటే ప్రచారాలకు భయపడి పారిపోరు. దేశంలోని యితర పౌరులతో వాటు అన్ని అవకాశాలను ఎదుర్కొని ముస్లింలుగాగర భారత పౌరులుగా హక్కులకొరకు కృషిచేస్తారు. ముస్లింల యిబ్బందుల ప్రసంగ శ్రీమతి ఇందిరాగాంధీకి యితర నాయకులకు తెలుసు. వీరికరం, అనుమానతలులేని సమాజ నిర్మాణానికి ప్రధాన కృషి చేస్తున్నారని. అట్టుంటి సమాజంలో అందరూ కలిసిపోతే, సామరస్యముతో జీవిస్తారని శ్రీ అహ్మద్ చెప్పాడు. దేశంలోని లేక్షలాది ముస్లింలు దారిద్ర్యంతో జీవించవలసివస్తే దేశం పురోగమించడానికి వీలుండదన్నాడు.

తమ మార్గంలో ఎదురయ్యే చిక్కులను ఓరిమితో ఆలోచించాలని, ఏరికి వారు ఎదుర్కొన్నట్లు వస్తాయని ధీరగా వీరికి వాళ్ళు కాదాని శ్రీ అహ్మద్ ముస్లింలకు చెప్పాడు. ముస్లింలు ఏ విన్నపాలు చేయవలసిన అవసరం లేదని, ఈయొక ప్రత్యేక రాగా


(మిగతా 2 వ పేజీలో)


## త్వరలో ప్రాంతీయ కాంగ్రెస్

### శ్రీ షిండే వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 2

ఆహారం విషయంలో 1971 నాటికిదారిద్ర్యం స్వయం సంపూర్తి సాధిస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఏ. పి. షిండే నేడు ఇక్కడ ప్రకటించాడు.

ఆహారోత్పత్తి, పంపకాల సమస్యలను గురించి చర్చించేందుకు 'నేషనల్ ఫుడ్ కాంగ్రెస్' అనే ఒక సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేస్తారని మంత్రి వెల్లడించాడు.

## కేంద్ర అధ్యయన బృందం సిఫారసుల మేరకు సాయం

### శ్రీ బి. యస్. గురుమూర్తికి ప్రధాని హామీ

న్యూఢిల్లీ, జనవరి 2

కేంద్ర ప్రభుత్వ అధ్యయన బృందం సిఫారసు చేసినమేరకు తుపాన్‌కు గురయిన ఆంధ్ర ప్రదేశ్‌లోని కోస్తా బిల్లాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని ప్రధాని ఇందిరా గాంధీ హామీ యిచ్చారు.

వరదకు, తుపాన్‌కు గురయిన కోస్తా జిల్లాలలో పర్యటించిన కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ బి. యస్. గురుమూర్తి ప్రధానిని కలుసుకున్నప్పుడు ఈ హామీ లభించింది.

మొత్తం నష్టం రు. 110 కోట్లు వుంటుందని గురుమూర్తి ప్రధానికి చెప్పారు.

సహాయ కార్యక్రమాలను కొనసాగించడానికి వెంటనే రాష్ట్రప్రభుత్వానికి 10 కోట్లు మంజూరు చేయవలసిందిగా ప్రధానిని కోరారు.

ముఖ్యంగా పూరి జిల్లాలో నివసించే పేద, దళితవర్గాల ప్రజల పునరావాసానికి గురి అయ్యారని శ్రీ మూర్తి ప్రధానికి తెలిపారు.

## మణిపూర్‌లో పూర్తి హర్తాళ్

ఇంఫాల్, జనవరి 2

మణిపూర్ కొండ్రాంతర ప్రజలపై నైనిలు అమానుష కర్యలకు నిరసన తెలియజేస్తూ అఖిల మణిపూర్ విద్యార్థుల ఇచ్చిన పిలుపు మేరకు మణిపూర్‌లో పూర్తిగా హర్తాళ్ జరిగింది

దుకాణాలు, పరిశ్రమలు మూతబడ్డాయి. విద్యార్థులు తరగతులకు గైరుహాజరయ్యారు. హర్తాళ్ శాంతియుతంగా నిర్వహించబడింది.

## జపాన్‌లో భూకంపం

టోకియో, జనవరి 2

గురువారం ఉదయం అమామీ ఓషియా ద్వీపంలో కలిగిన గొప్ప భూకంపం వల్ల ముగ్గురు పిల్లలు గాయపడినట్లు తెలుస్తున్నది.

నేడ్ పరిశోధనాలయం కథనం ప్రకారం గురువారం ఉదయం 4 గంటల 2 నిముషాలకు భూమి ప్రకంపించింది. తొలి ప్రకంపనాలు జరిగాయని కూడా తెలుస్తున్నది.

## మధ్యప్రదేశ్ కార్మిక మంత్రి రాజీనామా

గ్వాలియర్, జనవరి 2

రాష్ట్ర కార్మిక మంత్రి, గంగాశాంతిసారీ తన రాజీనామా సమర్పించారనీ, అయితే దాన్ని వెంటనే అంగీకరించడం జరగలేదనీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లానేడిక్కడ చెప్పారు.

## తుంబానుండి రాకెట్ ప్రయోగం

తిరువనంతపురం, జనవరి 2

తుంబా రాకెట్ ప్రయోగకేంద్రంనుండి రేపు మధ్యాహ్నం 12.30 గంటలకు రెండంచెల నైక్-ఎపాచ్ రాకెట్ ఉత్తరంగా ప్రయోగించబడింది. దీనిలో 90 కిలోగ్రాముల ఇంధనంవుంది.

వాహనము, ఇంధనం సరిగా పనిచేశాయని తుంబా కేంద్ర డైరెక్టర్ శ్రీ హెచ్. జి. ఎస్. మూర్తి చెప్పాడు.

రాకెట్‌లోని సామగ్రి దాదాపు పనిచేసిందని ఇంధనంనుండి సంకేతాలు అందాయని అయన చెప్పారు.

## రాష్ట్రపతి పాలన

### తమిళనాడులో ఎత్తివేత

మద్రాసు, జనవరి 2

తమిళనాడులో రాష్ట్రపతి పాలన ఎత్తివేయబడింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ సి. యన్. అన్నాదురై ఈరోజు ఉదయం ప్రకటించాడు.

## కేరళలో భూసంస్కరణలు అమలు:

# మరో 2500 మందికి పట్టాలు

కాసరగోడ్, జనవరి 2

కాసరగోడ్ ప్రాంతంలో 2½ వేల మందికి పట్టాలు యిచ్చే కార్యక్రమానికి కేరళ రెవిన్యూమంత్రి శ్రీ కె. టి. జాకబ్ నేడు ప్రారంభోత్సవం జేశారు.

గత రెండు నెలలుగా ఐక్య సంఘటన నూతన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ప్రభావం పొందుకున్నాయని తెలిపాడు.

మార్క్సిస్టులు తలపెట్టిన భూమి ఆక్రమణ ఉద్యమాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని, ఆయన విజ్ఞప్తి చేశాడు. శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటుందని పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించుతారని చెప్పారు.

కేంద్ర - రాష్ట్ర సంబంధాలు కూడా క్రమంగా మెరుగుపడుతున్నాయని తెలిపాడు.

## భూకుణుల తొలగింపు

క్విలన్ జిల్లాలోని వినల్‌దకర్‌వద్ద 25 ఎకరాల పైగావేటు భూమిని మార్క్సిస్టులు ఆక్రమించుకోగా వారిని ఆక్రమించుకోగా వారిని ఆక్రమించుకోగా వారిని పోలీసులు తొలగించారు.

గత రాత్రి 350 మందికిపైగా ఈ గుడిసెలు వేశారు.

డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రాగానే ఆక్రమణదార్లు ఆస్థలం వదిలి పారిపోయారు.

కొల్లాంజిల్లా అటవీ భూములో ప్రవేశించిన వారిలో 9 మందిని అరెస్టు చేశారు.

## గ్రామీణ విద్యుదీకరణ ప్రగతి

### రాష్ట్ర విద్యుత్‌బోర్డు వెల్లడి

హైదరాబాదు, జనవరి 2

గ్రామీణ విద్యుదీకరణ చురుకుగా నాగుతున్నదనీ, దాపులకు విద్యుక్ కనెక్షన్ల వల్ల ఆనక్తి కనబరచడం జరుగుతున్నదనీ రాష్ట్ర విద్యుత్‌బోర్డు తెలియజేసింది.

తెలంగాణా ప్రాంతంలో 660 గ్రామాలకు విద్యుక్ సౌకర్యాలు కల్పించాలనే ప్రతిపాదనపుంది, అందులో 84 గ్రామాలలో పని పూర్తి అయింది. 255 గ్రామాలలో పని చురుకుగా సాగుతున్నది.

దాపులకు, యితర వసులకు 73600 కనెక్షన్లు యివ్వాలని ప్రతిపాదనలో వుంది. అందులో 29,432 కనెక్షన్లు యివ్వడం జరిగింది.

ఆంధ్రప్రాంతంలో ప్రతిపాదనలో వున్న 557 గ్రామాలలో 130 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడమైంది. 149 గ్రామాలలో పనిచురుకుగా సాగుతున్నది.

వ్యవసాయ వసులకు విద్యుత్ యిచ్చిన 23400 కనెక్షన్లలో 10097 కనెక్షన్లు పూర్తి అయినాయి

## నందినీశతపథి మద్రాసు ఆగమనం

మద్రాసు, జనవరి 2

కేంద్ర అయిర్ శక్తి డిప్యూటీమంత్రి శ్రీమతి నందినీ శతపథి ఢిల్లీ నుంచి నేడు ఇక్కడకు చేరుకున్నారు. తర్వాత ఆమె కోయంబత్తూరు వెళ్ళారు.

## బొంబాయి సభలపై శ్రీ మిశ్రా విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 2

1975-76 నాటికి ప్రతీ జీవన కనీస అవసరాలు తీర్చాలన్న దశాబ్దాంత కార్యక్రమంలోని ప్రధానాంశంపై బొంబాయి కాంగ్రెసు సభలు మౌనం వహించాయని రాజ్యసభలోని ప్రతిపక్ష కాంగ్రెస్ (నిండి కెట్) నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా విమర్శించాడు.

1964 లో భువనేశ్వర్ కాంగ్రెసులోనూ, 1967 ఎన్నికల ప్రణాళికలోనూ ప్రజలకిచ్చిన హామీ ఇదని. అయితే నార్థప వంటవర్ ప్రణాళికలో ఈ డాకియ లక్ష్యాన్ని నిరవధికంగా వాయిదా వేశారని, బొంబాయి సమావేశంలూడా ఈ విషయంలో ఏమీ చెప్పలేదని శ్రీ మిశ్రా చెప్పాడు.

ఇటువంటి బలహీనాల గురించి ప్రజలకిస్తున్న ఒక అభిప్రాయం వున్నదని, వారి వారి అభినందనలు రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు. పార్లమెంటులో ప్రశ్నలద్వారా దీనిని దృష్టిలోకొనవలసి వున్నదన్నాడు. ఉత్పత్తి రంగంలో వున్నచోట తమ తమ నిర్మాణాన్ని పటిష్టపరచుకోవలసిందిగా ప్రజలకు పిలుపునిస్తున్నాను. సహకారాన్ని పొందడానికి కృషిచేయవలసి వుందన్నాడు. పరస్పర ఆలోచనలకు, నిందారహిత స్వస్తి చెప్పవలసి వుందన్నాడు.

## తుపాన్ బాధిత ప్రాంతాలకు

# కేంద్ర అధ్యయన బృందం సిఫారసుల మేరకు సాయం

### శ్రీ బి. యస్. గురుమూర్తికి ప్రధాని హామీ

న్యూఢిల్లీ, జనవరి 2

కేంద్ర ప్రభుత్వ అధ్యయన బృందం సిఫారసు చేసినమేరకు తుపాన్‌కు గురయిన ఆంధ్ర ప్రదేశ్‌లోని కోస్తా బిల్లాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని ప్రధాని ఇందిరా గాంధీ హామీ యిచ్చారు.

వరదకు, తుపాన్‌కు గురయిన కోస్తా జిల్లాలలో పర్యటించిన కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ బి. యస్. గురుమూర్తి ప్రధానిని కలుసుకున్నప్పుడు ఈ హామీ లభించింది.

మొత్తం నష్టం రు. 110 కోట్లు వుంటుందని గురుమూర్తి ప్రధానికి చెప్పారు.

సహాయ కార్యక్రమాలను కొనసాగించడానికి వెంటనే రాష్ట్రప్రభుత్వానికి 10 కోట్లు మంజూరు చేయవలసిందిగా ప్రధానిని కోరారు.

ముఖ్యంగా పూరి జిల్లాలో నివసించే పేద, దళితవర్గాల ప్రజల పునరావాసానికి గురి అయ్యారని శ్రీ మూర్తి ప్రధానికి తెలిపారు.

గుజరాత్ పుస్థితి

# ఐదువేల గ్రామాల్లో కరువు తీవ్రత

అహ్మదాబాదు, జనవరి 1

గుజరాత్‌లోని 4817 గ్రామాలు తీవ్ర కరువు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయనీ, వీని సంఖ్య 5000 కు పెరగవచ్చునని అధికారికంగా ప్రకటించబడింది.

## తొలగించినవారిని తిరిగి పనిలోకి చేర్చుకోవాలి

### కేంద్ర ఉద్యోగుల నాయకుని డిమాండ్

హైదరాబాద్, జనవరి 2

సర్వేను నుంచి తొలగించిన ఉద్యోగుల్ని తిరిగి పనిలోకి చేర్చుకోవలసిందిగా హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గం శ్రీ ఎం. కాంతయ్య విన్న తంతి, తపాలా బోర్డును, ప్రధానమంత్రిత్వ శాఖను డిమాండ్ చేశాయి.

యూనియన్ నాయకులైన శ్రీ ఎల్. దామోదరరావు, ఎం.ఎన్. రెడ్డి ని సూర్యనారాయణలపైవున్న తొలగింపు ఉత్తర్వులను వెంటనే రద్దుచేయాలని హైదరాబాద్ జిల్లా పోలీసు అధికారులకు శ్రీ కాంతయ్య విజ్ఞప్తి చేశాయి.

జిల్లా పోలీసు అధికారుల పరిపాలనా వ్యవస్థను ఖండిస్తూ అన్ని యూనిట్లు తీర్మానాలు చేయాలని ఆయన పిలుపు ఇచ్చాయి.

భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఈ నెల 12వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సదస్సు జరుగుతుందని నాయకవర్గ తరగతి ఉద్యోగుల కార్యవర్గి హైదరాబాద్ ఇంజనీరింగ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆదినారాయణ విన్న వ్యతిరేక ప్రకటనలు జారీచేయడానికి మినహా ఇంకా ఇలా అన్నారు:

కానసన్నద్ధులను, పరిపాలనను ఎన్ను కోవడంలో ఓటర్లకు సదవకాశం కలిగినే తితో న్యాయమైన, స్వేచ్ఛాయుతమైన ఎన్ని కలు జరగడానికి మనమంతా కృషిచేయాలి.

స్వతంత్రంవల్ల కలిగిన ప్రయోజనాలూ, అవకాశాలూ సర్వప్రజల జీవితాలనూ సంపన్నం చేయాలి; సర్వప్రజల జీవితాలనూ మహోన్నతం చేయాలి. భారత్‌లోని ప్రజాస్వామ్యాన్ని ఉత్తమమైన ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్దేందుకు మనమంతా గట్టికృషిచేయాలి.

## ఇందిరా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్క్సిస్టుల ప్రచారం

### నంబూద్రిపాద్ విపరణ

పాట్నా, జనవరి 1

ప్రజలను మోసం చేసేందుకు శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం చేపట్టిన బూటకపు కపు సోషలిజాన్ని బహిర్గత పరిచేందుకు మార్క్సిస్టు పార్టీ తన ప్రచారాన్ని విస్తృతం చేస్తుందని కేరళ మాజీ ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న యిక్కడ తెలియ చేశాడు.

నూతన కాంగ్రెసు పోకడలతో ఫాసిస్టు ధోరణులు కనపడుతున్నాయని, తన విధానా లను అంగీకరించని రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నాడు.

కాంగ్రెసు పార్టీలో చీలిక ఒకరకమైన దాపరిక విభజనకు దోహదం చేసింది, సిండికేటు, ఆనసెంబ్లీ, స్వతంత్రపార్టీలు ఒకవైపుకు, ఇండికేటు, పి. యస్. పి., కమ్యూనిస్టుపార్టీలు మరొక ప్రక్క, చేతులు కలుపుతున్నట్లు కనపడుతున్నదని, ముస్లిమ్‌లీగ్, డి. యం. కె. బహుశా బి. కె. డి. వంటి ప్రాంతీయ పార్టీలు కూడా అధికార కాంగ్రెసు కూటమిలో చేరవచ్చునని అన్నాడు.

మాకు సంబంధించి, మేము ఈ రెండు కూటములలో చేరాలని భావించటం లేదని అన్నారు.

## గతసంవత్సరంలో 64 తెలుగు చిత్రాలు

### దక్షిణ భారతంలో మొత్తం 213 చిత్రాలు

మద్రాసు, జనవరి 1

దక్షిణ భారత చలనచిత్ర రంగంలో 1969 సంవత్సరంలో 213 కథా చిత్రాలను నిర్మించడాను. గత సంవత్సరం నిర్మించిన వాటి కన్నా ఈ సంవత్సరం 14 చిత్రాలు తక్కువగా నిర్మించడ జరిగాయి. అయితే మొత్తం దేశ చిత్ర నిర్మాణంలో దక్షిణ భారత చిత్రరంగం అగ్రస్థానంలో వున్నది.

మొత్తం 213 చిత్రాలలో 72 తమిళం (1968 లో 68 చిత్రాలు) 61 తెలుగు (78) కన్నడం 44 (36) మళయాళం 31 (38) హిందీ 6 (9) చిత్రాలను నిర్మించినట్లు దక్షిణ భారత ఏవిం వాణిజ్య మండలి సమీక్ష ప్రకటించారు.

తెలంగాణా ఆందోళన, తుపాన్‌ల వలన తెలుగు చిత్రాల నిర్మాణం 25 శాతం తగ్గింది.

మొత్తం చిత్రాలలో 172 చిత్రాలను తమిళనాడులోని స్టూడియోలలో నిర్మించారు.

మైసూరులో 29, కేరళలో 7, ఆంధ్ర ప్రదేశ్‌లో 5 చిత్రాలను నిర్మించారు. మొత్తం హిందీ చిత్రాలను కలర్‌లో పుష్పకాసులోనే నిర్మించారు.

గతనుంచి చిత్రాల పొడవు 4319 మీటర్లు వున్నది. గత సంవత్సరం చిత్రాల సగటు నిడివి 4246 మీటర్లు.

భారతచిత్రాల దిగుమతిపై అనేకఆంక్షలు విధించటంవలన చిత్రాల ఎగుమతి చాల తగ్గిపోయింది.

# రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి: అక్రమణకు మార్క్సిస్టులయత్నం

### కేరళ హోం మంత్రి శ్రీ కోయా వెల్లడి

తిరువనంతపురం, జనవరి 1

కేరళలో కొద్ది ప్రాంతాలలో అక్కడక్కడా అనధికార ఆక్రమణలు మినహా పరిస్థితి పూర్తిప్రశాంతంగా ఉన్నది. నేడు అమలులోకి వచ్చిన కేరళ భూసంస్కరణల [సవరణ] చట్టాన్ని పేద కర్షకుల, వ్యవసాయ కార్మికుల మాగ్న కాల్టాగా హర్షిస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి శ్రీ మహ్మద్ కోయా నేటి సాయంత్రం యిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

కాంతి, భద్రతలను ఉల్లంఘించిన పటన ఎక్కడా లేదని ఆయన చెప్పాను.

దారి మొత్తన భూములను ఆనధికారికంగా ఆక్రమించినట్లు వార్తలు రాలేదని, గందర గోళాలు జరుగుతాయనుకున్న ప్రదేశాలలో పో లీసు బలగాలను మోహరించడం జరిగిందని ఆయన తెలిపాను.

అలెప్పీ జిల్లా కుట్టనాడ్ పాంతంలోని మార్క్సిస్టుపార్టీ కి చెందిన ఆక్రమణదారులు 100 ఎకరాలను వేశాను. కొట్టాయంజిల్లాలోని ఎళు మాలై ఎస్టేటులో 50 ఎకరాలకొళిసలంలో 15 ఎకరాలు వేశాను. ఎర్నాకుళంజిల్లాలోని పెరియాంగళం వద్దనెలో - రసాయనాల కర్మాగారం స్థానానికి నిర్ణయించిన ప్రభుత్వ భూమిలో 5½ ఎకరాలను వేశాడు.

## మార్క్సిస్టుల ప్రయత్నానికి ప్రజల ప్రతిఘటన

కొన్ని ప్రాంతాలలో భూములను బలవంతంగా ఆక్రమించు కోవాలని మార్క్సిస్టులు నిశ్చయించినప్పుడు స్థానిక ప్రజలు ప్రతిఘటనవలన వారి ప్రయత్నాలు సాధ్యం కాలేదని ఆయన అన్నారు.

కొట్టాయం జిల్లా వందిపెరియార్ పట్టణాన్ని ఏడేళ్ళ క్రితం నిర్మించిన 25 ఎకరాల భూమిని మార్క్సిస్టులు ఆక్రమించుకొని 6 పాకలు వేశాడు. పోలీసుల అక్కడకు వచ్చేసరికి ఆక్రమణదారులు వెళ్ళిపోయారు. పోలీసులు ఆ పాకలను తీసివేశారు.

ఎర్నాకులం జిల్లా కొద్ది ప్రాంతాలలో 700 మంది భూ నిరుపేద కుటుంబాలు (మార్క్సిస్టు పార్టీకి చెందినవారు) కొంత భూమిని ఆక్రమించుకొని వారంరోజు లలో ఒక్కొక్కరికి 10 సెంట్లు చొప్పున పంచుతున్నారు.

## అలెప్పీ లో

అలెప్పీ పట్టణంలోని సిండికేట్‌బ్యాంకుకు చెందిన స్థలాన్ని, త్రిచూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలో స్థలాలను మార్క్సిస్టులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని శ్రీ కోయా తెలిపాను.

పొన్నాని, మల్లపురం, పాలెక్కాడ్, కన్ను నూరు - నాడాలో మరికొన్ని జిల్లాలలో ఆక్రమణలకు సంబంధించిన పరిస్థితి యింతవరకు అందలేదని ఆయన చెప్పారు.

ఆనధికారికంగా ఆక్రమణ చేసిన ప్రాంతాలన్నిటిలో గ్రామాధికారుల సహాయంతో పోలీసులు పాకలను తీసివేశారు.

భూమి యజమానులు, పూరిపాకల నివాసులు ఒక అవగాహనకు వచ్చిన బోట్ల శీర్షం చేసుకోవడాని పోలీసులకు ప్రభుత్వం ఆదేశాలు యిచ్చినట్లు తెలుపుతున్నది.

## మార్క్సిస్టు పార్టీ ప్రతినిధి ప్రకటన

నేటి నుంచి భూయజమాన్యహక్కులను తాము స్వీకరిస్తున్నామని తెలుపుతూ భూస్వాములకు కౌలుదార్లు, పూరిపాకల నివాసులు పోస్టు ద్వారా తెలియ జేసినట్లు మార్క్సిస్టుపార్టీకి చెందిన రైతుసంఘ ప్రతినిధి తెలిపారు.

రెండుఎకరాలకు పైగానున్న భూస్వాములకు మాత్రమే అలా తెలియజేశామని, ఒక్క తిరువనంతపురంలోనే 8500 మంది కౌలుదారులను భూస్వాములకు పోస్టు చేశారని ఆయన అన్నారు.

గతమాసంగా నెలకొన్న ఉద్రిక్తవాతావరణం తొలగిపోయి నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## 25 మంది అరెస్టు

వందిపెరియార్‌లోని కొన్ని ఎస్టేట్లలో అనధికారికంగా ఆక్రమణలు జరిపిన 22 మందిని నేడు పోలీసులు అరెస్టుచేశారు.

క్విలన్‌లో ముగ్గురిని అరెస్టుచేశారు.

అలెప్పీ జిల్లాలో మార్క్సిస్టుల అధ్వర్యాన ఎక్కువగా ఆక్రమణలు జరిగాయి. ఆక్రమణ దార్లను పోలీసులు తొలగించారు.

అలెప్పీ జిల్లాలో 4,500 మంది పూరిపాకల నివాసులు స్థలాలను ఆక్రమించుకొని ఒక్కొక్కరికి 10 సెంట్లను తామే పంచిపెట్టినట్లు మార్క్సిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

## హ్రస్వ కథలు

అలెప్పీజిల్లాలోని పున్నప్ర గ్రామంలో శ్రీమతి అన్నమ్మ అనే ఆమెకు చెందిన భూమిని మార్క్సిస్టుపార్టీకి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించుకొని షెడ్‌లాటిని వేస్తాలు చేసుకున్నాడు.

షెడ్‌లాటిని వేస్తాలు చేసుకునే సంవత్సరంలో భూమి యజమానురాలు అక్కడికి వెళ్ళి నప్పుడు పోలీసులు ఆమెను అడ్డుకోలేదు. పోలీసులు యీ విషయాన్ని పరిశీలిస్తున్నారని హోం మంత్రి శ్రీ కోయా శ్రీలంక విలేకరులకు తెలియజేశారు.

## కేరళలో పట్టణ అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు

తిరువనంతపురం, జనవరి 1

రు. 4 లక్షం పెట్టుబడితో భారత కంపెనీ చట్టంకింద పట్టణఅభివృద్ధిఅథారిటీలాంటి కార్పొరేషన్‌ను కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.



దని నేడిక్కడ ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఈ కార్పొరేషన్‌కు పెట్టే పెట్టుబడిలో ప్రభుత్వం వాటా రు. 2.25 లక్షలు. స్థానిక సంస్థల వాటా రు. 1.75 లక్షలు వుంటుంది. 7 గురు డైరెక్టర్లతో ఏర్పాటైన ఈ కార్పొరేషన్‌కు డెవలప్‌మెంట్ కమిషనర్, ప్రభుత్వ కార్యదర్శి అధ్యక్షులుగా వ్యవహరించుతారు.

ఆర్థిక యిబ్బందులను అధిగమించడానికి రాష్ట్రంలోని కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు కార్పొరేషన్ రుణాలు యిస్తుంది.

## శ్రీ జాకబ్‌చే 200 మందికి పట్టాల ప్రదానం

కోజికోడ్‌జిల్లా దక్షిణ మైనాడ్‌తాలూకాలో 20 వేలకు పైగా కుటుంబాలకు ఇళ్ళ వట్ట లను పంచిపెట్టేసే కార్యక్రమానికి కేరళ రెవెన్యూమంత్రి శ్రీ కె. టి. జాకబ్ (కమ్యూ నిస్టు) నేడిక్కడ ప్రారంభోత్సవం చేశాడు.

ముల్లూరి ఇల్లారి, కాల్‌పేటలలో జరిగిన పట్టా ప్రదానోత్సవ కార్యక్రమాలలో 200 మందికి శ్రీ జాకబ్ స్వయంగా పట్టాలను ప్రదానం చేశాడు.

ఇతరులకు మెమొరాండమ్ పట్టాలు యిచ్చే కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు.

భూమిని పంపిణీ కార్యక్రమం వలన మూడు నైనికులు కూడా లాభపడతారు.

# విప్లవ ప్రభుత్వంతో భారత సంబంధాలు

### దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతినిధివర్గం నాయకుని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 1

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వంతో కొన్ని సంబంధాలను ఏర్పరచుకోవాలని భారత ప్రభుత్వం వాంఛిస్తున్నదని పారిస్ శాంతి సంభాషణల్లో పాల్గొంటున్న దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతినిధివర్గ ఉపనాయకులు ప్రొఫెసర్ గుయెన్ వాన్ తీన్ నేడిక్కడ చెప్పారు.

భారతప్రభుత్వంతో నిర్దిష్టమైన సంబంధాలను ఏర్పరచుకోవాలని తమ ప్రభుత్వం గూడా వాంఛిస్తున్నదని ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న దక్షిణ వియత్నాం విముక్తి సంఘాన ప్రభుత్వ ప్రతినిధివర్గానికి ప్రొఫెసర్ తీన్ నాయకత్వం వహిస్తున్నారు. అఖిల భారత శాంతి సంఘం ఆహ్వానంపై భారత దేశానికి వచ్చిన ఈ ప్రతినిధివర్గం నేడిక్కడకు వచ్చింది.

భారత, దక్షిణ వియత్నాం ప్రజల మధ్య సౌభ్రాతృత్వసంబంధాలను పెంపొందించడం తమ ఏర్పాటన ఉద్దేశమని ప్రొఫెసర్ తీన్ చెప్పారు. ఉభయ ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలను ఏర్పరచుటకు ప్రాథమిక దర్శనం తీసుకొనటం తమ పర్యటన ముఖ్యోద్దేశమని ఆయన తెలియజేశారు.

న్యూఢిల్లీలో విప్లవప్రభుత్వం తరపున ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విప్లవ ప్రభుత్వం భావిస్తుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా తమ ప్రతినిధివర్గం తాత్కాలిక దర్శనం తీసుకోవాలని భావిస్తున్నామని, అందుచే తమ విషయాన్ని పరిశీలిస్తామని భారత ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన సమాధానం చెప్పారు.

ప్రభుత్వం ప్రజలపై ఒత్తిడి తీసుకరావడం మంచిదికాదు.

దేశంలో ఎన్ని అంతర్గత కల్లోలాలున్నప్పటికీ, చైనా, పాకిస్తాన్ దురాక్రమణల లాంటి వినత్తసందర్భాలలో దేశం ఐక్యంగా నిల్చి పోరాడిన మాట నిజం అనికూడా ఆమె అన్నాడు.

## శాస్త్రీయ విజ్ఞాన ప్రచారావశ్యకత

### కేంద్ర విద్యామంత్రి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 2

విజ్ఞానశాస్త్రానికి, సాంకేతికశాస్త్రానికి సంబంధించిన సమాచారాన్ని వ్రాసి పంపడం క్యంలో ప్రచారం చేసే విభిన్నం ఆకాశవాణి లేబొరేటరీల డైరెక్టర్లు శక్తివంతంగా లేకుండా కృషి చేయాలని విద్యామంత్రి ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి. రావు విజ్ఞప్తి చేశారు.

లేబొరేటరీ డైరెక్టర్లతో సోమవారం ఉత్తరంలో మంత్రి ఇలా పేర్కొన్నారు:

విజ్ఞాన శాస్త్ర విషయ వ్యాప్తికి నేనెంతో ప్రాముఖ్యం ఇస్తాను. దీని ద్వారా ప్రగతిశీల మైన, శాస్త్రీయ దృక్పథంగల సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కర్తవ్య నిర్వహణలో శాస్త్రజ్ఞుల తమ భాగాన్ని నిర్వహించాలి.

ఈ పరిశోధనాలయాలలోని శాస్త్రజ్ఞులు వ్రతికా విలేకరులతో ఎప్పుడూ ఉత్తర - ప్రత్యుత్తరాలు జరపడం సముచితంగా ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

శాస్త్రీయ భారత్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రసంగిస్తూ వార్తాశాఖామంత్రిశాఖకు డిప్యూటీ ఆది అహ్మద్, ప్రొడ్యూసర్లంతా విజ్ఞానాత్మక చిత్రాలను నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

శాస్త్రీయ భారత్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రసంగిస్తూ వార్తాశాఖామంత్రిశాఖకు డిప్యూటీ మంత్రి శ్రీ ఆది అహ్మద్, ప్రొడ్యూసర్లంతా విజ్ఞానాత్మక చిత్రాలను నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

శాస్త్రీయ భారత్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రసంగిస్తూ వార్తాశాఖామంత్రిశాఖకు డిప్యూటీ మంత్రి శ్రీ ఆది అహ్మద్, ప్రొడ్యూసర్లంతా విజ్ఞానాత్మక చిత్రాలను నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

# భారతీయ స్థాయిలో హిందీ ప్రాముఖ్యం

### —కేంద్ర విద్యామంత్రి ఉద్ఘాటన

అహ్మదాబాదు, జనవరి 2

అఖిలభారత స్థాయిలో పనిచేసేందుకు హిందీ రాష్ట్రేతర ప్రజలు హిందీ నేర్చుకోవలసిన ప్రాముఖ్యత పెరిగిపోతున్నదని కేంద్ర విద్యాశాఖమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, నేడు యిక్కడ దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు.

## అహ్మద్

[1వ పేజీ తరువాయి]

భావించుకోనక్కర్లేదని, వాడుకోవడంలాగా జీవించాలని చెప్పాను. ముస్లిం నాయకులను కలుసుకొని, వారి చిక్కులను తెలుసుకొని తనకు సాధ్యమైతే వాటిపరిష్కరించాలనే ఉద్దేశ్యంతో తాను హైదరాబాద్ వచ్చినప్పుడు కొన్ని రోజుల క్రితం ధన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌వంటి నాయకుడు ఇక్కడ ప్రజాసభలో ముస్లింలు అంధ్ర ప్రదేశ్ ప్రజల అదృష్టమని చెప్పారు. ఆయన పాకిస్తానీ ఆతిథ్యం తెసుకున్నటికి భారత ప్రజలను గురించి బాధపడుతూ, వారి పరిస్థితులు చూడాలని వచ్చాడు. దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించి, స్వయం సమృద్ధి సాధనకు గఫార్‌ఖాన్ అనేక సూచనలను ప్రజల ముందుంచాడు. భారత ప్రజలు ఆయన సలహాలు పాటించి పనిచేయాలని అహ్మద్ చెప్పారు.

మహమ్మద్ ప్రవక్త బోధనలపట్ల ప్రస్తుతం దృష్టిలో వుంచుకొని తన పరిస్థితులు బాగుచేసుకొని దేశ సౌభాగ్యం కొరకు కృతనిశ్చయంతో ముస్లింలు పనిచేయాలన్నారు.

ఒక తెగ మరో తెగ సుర్య కంహా లకు వ్రధాన కారణం దారిద్ర్యమేనని చెప్పారు. దారిద్ర్యాన్ని నిర్మూలిస్తే శాంతి, సామరస్యం ఏర్పడుతుందన్నారు. అమ్మకు మన భూమిపట్ల లేదా భాష, మత అందోళనలు వుండవు. కాబట్టి దేశంలోని ప్రతి ఒక్కరూ దారిద్ర్య నిర్మూలనకు కృషి చేయాలన్నారు.

దారిద్ర్య నిర్మూలనకు ప్రధాని రహితుడు విస్తృత ఆర్థిక కార్యక్రమాన్ని రూపొందించారని శ్రీ అహ్మద్ చెప్పారు. శాంతియుత వాతావరణం చుండి, ముస్లిందు మరే తెగపైనా అనుమానం లేకుండా వుండే ఈ కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు.

## యూనస్ సలీం

ఈ సభలో కేంద్ర న్యాయాఖ డిప్యూటీ మంత్రి శ్రీయూనస్ సలీంకూడా మాట్లాడారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్, రహీముకు ముస్లింలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

శాస్త్రీయ భారత్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రసంగిస్తూ వార్తాశాఖామంత్రిశాఖకు డిప్యూటీ మంత్రి శ్రీ ఆది అహ్మద్, ప్రొడ్యూసర్లంతా విజ్ఞానాత్మక చిత్రాలను నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

## అహమ్మదాబాదులో 200 మంది ట్రక్కు యజమానుల సమ్మె

అహమ్మదాబాదు, జనవరి 2

2 వేల ట్రక్కులకు యాజమాన్యం వహిస్తున్న 200 మంది ట్రక్కు యజమానులు గత రాత్రి నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు.

అహమ్మదాబాద్‌లో ఆక్ట్రాయ్ పన్నును రద్దు చేయాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

అహమ్మదాబాద్ మోటారు ట్రాన్స్‌పోర్ట్ సంఘం సమ్మెకు పిలుపు ఇచ్చింది. అహమ్మదాబాద్‌లో వున్న ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు ప్రతిరోజూ 20 వేల టన్నుల వస్తువులు రవాణా చేస్తున్నామని, మున్సిపల్ కార్పొరేషన్‌కు లక్ష రూపాయిలు పైగా ఆక్ట్రాయ్ పన్ను చెల్లిస్తున్నామని వీరు తెలిపారు.

## విజ్ఞానాత్మక చిత్రాల నిర్మాణ ఆవశ్యకత

బొంబాయి, జనవరి 1

భారత్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ల సమావేశంలో ప్రసంగిస్తూ వార్తాశాఖామంత్రిశాఖకు డిప్యూటీ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్, ప్రొడ్యూసర్లంతా విజ్ఞానాత్మక చిత్రాలను నిర్మించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

## యూనస్ సలీం

ఈ సభలో కేంద్ర న్యాయాఖ డిప్యూటీ మంత్రి శ్రీయూనస్ సలీంకూడా మాట్లాడారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్, రహీముకు ముస్లింలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సినిమా అనేది ఒక శక్తివంతమైన ప్రచార సాధనం. సినిమాద్వారా ఆలోచనలను, భావాలను ప్రజలకు అందించడం ద్వారా సమైక్యతనూ, లౌకిక రాజ్యాంగస్ఫూర్తినీ ప్రజలలో దాగా ప్రచారం చేయవచ్చు అని కూడా ఆమన పేర్కొన్నారు.

## రష్యన్, జర్మన్, ఫ్రెంచి భాషలలో డిప్లమో కోర్సులు

### తిరుపతిలో

తిరుపతి, జనవరి 1

రష్యన్, జర్మన్, ఫ్రెంచి భాషలలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డిప్లమో కోర్సులను ప్రారంభిస్తుందని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. జగన్నాథరెడ్డి తెలియ జేశాడు.

డిప్లమో కోర్సులు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాగలవని ఆయన చెప్పారు.

## ఢిల్లీలో 23 అంతస్తుల భవనం

న్యూఢిల్లీ, జనవరి 1

ఢిల్లీలో 23 అంతస్తుల భవనానికి లెఫ్టినెంటు గవర్నరు శ్రీ ఎ. యస్. ఢా నేడు శంఖుస్థాపన చేశారు.

84 మీటర్ల ఎత్తుకలిగిన ఈ భవనం దుబయ్ మినార్‌కన్న 6మీ టర్లు ఎత్తయినదని, దీని నిర్మాణంకొరకు రు. 1 కోటి వుంటుం దని అంచన.

## తెలంగాణాపట్ల కేంద్ర నాయకుల నిర్లక్ష్య వైఖరి

### ప్రజాసమితి నాయకుల ఖండన

హైదరాబాద్, జనవరి 2

త్వరలో తెలంగాణా సమస్యా పరిష్కారానికి మార్గం కనుగొనబడుతుందనే ఆశ కల్పించటానికి కొన్ని వార్తలు చేస్తున్నను వ్రచారాన్ని నమ్మలేదని తెలంగాణా ప్రజా సమితి నాయకులు నేడు హెచ్చరించారు.

పక్రుద్దీన్ అహ్మద్, హైదరాబాద్ సందర్శన, తెలంగాణా విషయమై కేంద్ర మంత్రివర్గ ఉపసంహంతో చర్చలు గురించి వచ్చిన వార్తలకు ఎటువంటి ప్రాధాన్యత లేదని సమితి కార్యదర్శులయిన శ్రీ పి. నరసింగరావు, యస్. వెంకటరామిరెడ్డిలు అన్నారు.

తెలంగాణా సమస్య పట్ల కేంద్ర న్యాయకుల వైఖరి బొంబాయి మహాసభలో అత్యంత నిర్లక్ష్యంలో కూడినదిగా స్పష్టమయిందని వీరన్నారు.

## కొల్లాపూర్‌లో జూనియర్ కాలేజీకి ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్, డిసెంబరు 30

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్‌లోని రాజీ ఇందిరాదేవి జూనియర్ కాలేజీ విద్యా హక సంఘం మంత్రి శ్రీ బ్రహ్మానంరెడ్డి, విద్యాధికారి శ్రీ నరసింహారావు కలుసుకొని కాలేజీకి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.

## కరీంనగర్ జిల్లాలో భూస్వాముల గూండాగిరి

(విశాలాంధ్ర విలేకరి)

కరీంనగర్, డిసెంబరు 2

కరీంనగర్ జిల్లాలో గత మాసం నుండి ప్యూడల్ శక్తుల గూండా తర్యలు మితిమీరి పోతున్నాయి.

ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వ్యవసాయ కార్మికులను, పేద రైతులను ప్యూడల్ భూస్వాములు బలవంతంగా తొలగిస్తున్నారు.

సిరిసిల్ల తాలూకాలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ బంజరు భూములను హరిజనులు గత 15 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూన్నారు. స్థానిక ప్యూడల్ భూస్వాములు బలవంతంగా ఈ హరిజనులను భూములు నుండి తొలగించారు. తొలగింపు సందర్భంగా ఆక్కడ వున్న పోలీసులు కూడా హరిజనులకు సహాయపడ లేదు. మాజీ కాసనసభ్యులు కె సదాశివపల్లి, సుంకంపల్లి, దేశాయ్ పేట గూడెం గ్రామాల్లోను, హుజూరునగర్ తాలూకాలోని దాంపల్లి గ్రామంలోను యిటీవల ఈ తొలగింపులు జరిగాయి.

పోలీసులు యీ ప్యూడల్ భూస్వాములపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, వారికి సహాయపడుతున్నారు.

పథకం ప్రకారం ప్యూడల్ భూస్వాముల గూండా చర్యలు జరుగుతున్నప్పటికీ, పోలీసులు ఒక్క దోషినైనా కూడా చేసుపెట్టలేదు.

మహాత్మాగాంధికి నిజమైన వారసులమని అధికారంలోవున్న కాంగ్రెసుపార్టీ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, గాంధి శత జయంతి సంవత్సరంలో హరిజనుల భూస్వాముల దురాగతాలపట్ల బలిపశువుపట్ల తున్నాడు.

## ఖనిజాల వాణిజ్య సంస్థకు మరికొన్ని సరకుల బదిలీ

న్యూఢిల్లీ, జనవరి 1

సల్ఫర్, నైట్రోజన్ ఎజువు, రాక్ ఫాస్ఫేట్, పొటాష్‌లవంటి ఎరువులు, పంపిణీవ్యవహారాలను ఇకనుండి ఖనిజాల వాణిజ్య సంస్థ నిర్వహిస్తుంది.

ఇప్పటివరకు పై వాటి ఎగుమతి, పంపిణీ వ్యవహారాలను ప్రభుత్వ వాణిజ్యశాఖ నిర్వహించింది.

పై విషయాన్ని నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియజేశారు.

## ఎగుమతి రంగానికి ఊక్కు సప్లయికి ప్రాధాన్యత

న్యూఢిల్లీ, జనవరి 2

విదేశాలకు ఉక్కు వస్తువులను ఎగుమతి చేసే ఫ్యాక్టరీలకు ఉక్కును సప్లయి చేయటానికి ఆత్యంత ప్రాధాన్యత యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

మార్చి లోపల వస్తువులను ఎగుమతి చేసేందుకు, కంట్రాక్టుదార్లు కుదుర్చుకున్న ఫ్యాక్టరీలు పరైన కాలంలో ఎగుమతులు చేసేందుకు వీలుగా ఈ ని

# వుంజూరైన తక్కావీ అప్పులు నిలుపుదల

## ఖమ్మం తాలూకా రైతాంగంలో ఆలజడి

ఖమ్మం, జనవరి 1

గత సంవత్సరం మే నెలలో సంభవించిన తుపాను సందర్భంలో వరదతాకిడికి దెబ్బతిన్న పొలాలు బాగుచేయించు కొనుటకు తక్కావీ అప్పులు కోరుతూ ఖమ్మం తాలూకా రైతులు తహశీల్దారు ఆఫీసుకు అర్జీలు పెట్టుకున్నారు. కాని ఏడుమాసాలుగా రైతులను ఆఫీసులచుట్టూ తిప్పుకొని చివరకు బుల్‌డోజర్లతో బాగుచేయిస్తామనే సాకుతో స్పెషల్ తహశీల్దారు ఎగగొట్టాలని చూస్తున్నారు.

ఇలా రైతులు పెట్టుకున్న దరఖాస్తులను గ్రామాధికారులనుంచి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ల, సూపర్ వైజర్ల ద్వారా పరిశీలించి అత్యవసరమైతే మంజూరు చేసేవరకు రైతులు కొట్టుగోట్లు తిరిగారు. లంచాలు యిచ్చుకొనే శక్తిలేకపోయింది. ఈ ఏమీ పాపాలకాలంతో అర్జీదారులలో నగరమంతటికి మాత్రమే అవ్వడం యిచ్చారు.

ఖమ్మం స్పెషల్ తహశీల్దారువచ్చి బుల్‌డోజర్లద్వారా బాలాలు కానిచేయిస్తామని, రైతులకు మంజూరుఅయిన డబ్బు ఇప్పుడు ఖర్చుపెట్టకుండా, నగదుగా యివ్వవద్దని రైతులకు నోటీసులు యిచ్చారు.

ప్రయోజనంలేదు అన్నవారుతప్పనుకుంటే ఆశకో రైతులు యిప్పటికే ఆసిక పడిలేకుండా అప్పులు తెచ్చుకొని పొలాలు బాగుచేసుకుంటు ఈ సంవత్సరం వ్యవసాయం సాగించారు. ఆపరుంటూనా చేతిపట్టేసమయంలో నవం బర్‌లో గాలివానవచ్చి పంట దెబ్బతిన్నది. ప్రస్తుతం ఈ అప్పులూనా అదనపుభారంతో రైతులు నరకయాతన విలవిలపడుతున్నారన్న ఆక్రందనలు వినిపిస్తున్నాయి.

విశాలాంధ్ర విమర్శలోకూడా ఈ తాలూకాలో రైతులు పెట్టుకున్న దరఖాస్తులు సకాలంలో పరిశీలించకుండా కాలం చెల్లజెప్పి, తీరా సమయందాటి పోయిందనే నెపంతో ఎగనాం పెట్టేరు.

ఈ తరుగాలం కొనసాగకుండా వెంటనే రైతులకు మంజూరైన అప్పులు ఇవ్వాలని ఖమ్మంజిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ రేగళ్ల వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## తుపాను బాధితుల సాయంఅక్రమంపేరిట భీమవరం తాలూకాలో

భీమవరం, జనవరి 2

పశ్చిమగోదావరిజిల్లా, భీమవరం తాలూకా చెన్నాపురం గ్రామంలో తుపాను బాధితులకు సాయంగాను చేసిన డబ్బును మింగుటకు సక్రమంగా పంపిణీ చేయలేదు. ఈ విషయమై వెంటనే విచారణ జరిపించాలని కోరుతూ గ్రామస్థులు జిల్లాకలెక్టరుకు ఆర్జీలిచ్చారు.

త్వరలో విచారణ జరుపుతానని కలెక్టరు హామీ యిచ్చారు.

ఆ గ్రామంలో చాలామందు వారికి, పెంకుటిల్లున్నవారికిపూ రైనహాయం యిచ్చి, పూరిపాకలు పూర్తిగా కూలిపోయిన వారికి మాత్రం రు 30, 50 లు యిచ్చారు. ఇదికూ లోని కొంతని పేద్ద ఎర్ర సిరాతో నున్నాయి పట్టారు.

## దురుసుమ్మర్రు గ్రామంలో

ఆలాగే భీమవరం తాలూకా దుసు మర్రు గ్రామంలో ఊరా ధనవంతులకు, భూస్వాములకు మాత్రమే సహాయంయిందిని. నష్టపడిన పేద వ్రజానీకానికి అందలేదు. ముఖ్యంగా వడుపుకులగిరి రైతుల చెప్పు చేంద్లోవున్నవారికి దానాములేదు.

ఈ విషయమై గ్రామస్థులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు పెట్టారు.

## వీరవాసరంలో

అలాగే వీరవాసరంలో కూడా తుపాను బాధితులకు డబ్బు యిచ్చి రాత్రి పడుయంలో వారింట్లకు పెళ్ళి ఒక్కొక్కరిని వద్దకు, 5 లు వసూలు చేస్తున్నారు. ఇందులో పంచాయితీ పద్ధుల హస్తం కూడా వున్నట్లు తెలుస్తున్నది.

## భీమవరం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పశ్చిమగోదావరిజిల్లా, భీమవరం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం డిసెంబరు 28న శ్రీ బొండా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది.

గత సంవత్సర జమా ఖర్చులను శ్రీ కాశవర్తి వెంకన్న గుప్తా వివరించాడు. అధ్యక్షులుగా శ్రీ బొండా సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ గొల్లావెంకన్న, కార్యదర్శిగా శ్రీ కాశవర్తి వెంకన్నగుప్తా, కార్యవర్గసభ్యులుగా మరో 7 గురితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

## హోటల్, బేకరీ, కూల్ డ్రింకు మర్చంట్స్ సంఘ నూతన కార్యవర్గం

భీమవరం కాఫీ, టోన హోటళ్ళు, బ్యాకరీ, కూల్‌డ్రింక్సు మర్చంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డిసెంబరు 30 న శ్రీ ఎం. వి రమణారావు అధ్యక్షతన జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ ఎం.ఆర్. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ వై. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. రాజ్యం పతాయ కార్యదర్శిగా శ్రీ వి. సోమసుందరం

## శ్రీరామకృష్ణయ్య అధ్యక్షులుగా ఎన్నిక

### ఆంధ్ర చేనేత సహకార సొసైటికి

విజయవాడ, జనవరి 1

ఆంధ్ర చేనేత సహకార సొసైటి అధ్యక్షులుగా శ్రీ తిరుపీపిల రామకృష్ణయ్య ఎన్నికైనారు.

కొత్తగా ఎన్నికైన డైరెక్టర్ల బోర్డు సమావేశం విజయవాడలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు ఎన్నిక జరిగింది. ఈయన వరుసగా 3 సంవత్సరాలపాటుపుంటారు. శ్రీ రామకృష్ణయ్య చెల్లూరు జిల్లాలు చెందిన వారు.

శ్రీ వింకా వెంకట సుబ్బయ్య (కడప) ఉపాధ్యక్షులుగా, ఎన్నికైనారు. శ్రీ కాశన బసవరాజు కోశాధికారిగా ఎన్నికైనారు.

శ్రీ బండారు వెంకటరామయ్య, శ్రీ ఇసుమంత్రి వీరభద్రరావు, శ్రీ చిట్టా వెంకటరావు సహా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీ కాశన వెంకటరత్నం డైరెక్టర్ల బోర్డులో నామినేట్ చేయబడ్డారు.

## రాజమండ్రి భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు

రాజమండ్రి, జనవరి 2

రాజమండ్రి భూమితనఖాబ్యాంకు ఎన్నికలను డిసెంబరు 28 న కో. ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు శ్రీ కె. సాంబశివ నిర్వహించాడు.

డ్వాంరు అధ్యక్షులుగా శ్రీ తప్పల పీర స్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ కాన్తి పీర్‌రాజు కోవిసారిగా శ్రీ విజయరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, డైరెక్టర్లుగా ప్రాయలేటు మాధవ పీర స్వామి, రావిపాటి పిల్లుదూర్తి, వీరకొండ నారయ్య చౌదరి, పిల్లి వెంక ట్రావు, బడిశెట్టి రామయ్య, పడ్డి వెంకట్రావు ఎన్నికయ్యారు.

## గౌతమీ గ్రంథాలయ మరమ్మత్తుకు విరాళం

ఇటీవల తుపానుకు దెబ్బతిన్న స్థానిక గౌతమీ గ్రంథాలయం మరమ్మత్తులకొరకు, తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్, జిల్లా నుండి రు. 5 వేలు వీరాలం ప్రకటించారు.

## ప్రధానమంత్రి కాకినాడు పర్యటన మార్చి 2 న

కాకినాడు, జనవరి 1

నేపాల్ రాజుమహేంద్ర వివాహ వందర్భంగా ఏర్పాటు అయ్యే ఇందులో పాల్గొనేందుకు కారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 2వ తేదీన యాక్సుతక వస్తారు.

(8 వ కాలం తరువాయి)

31 34 41 54 56 58 62 93

### అనంతపూర్

20471 74 503 08 16 17 18

ఆనమానంవల్ల ఈ దిగువ నెంబర్లు విడిపి వేయబడినవి.

2248 to 2259 2337 2413 5436 5437 5512 to 5531 5576

5051 to 5491 20207 to 20222 8750 9038 9996 10570 10571 19448 14684to15082 20104to 20112

ఈ దిగువ నెంబర్లు తర్వాత ప్రకటించ బడును.

782 to 803 1782 to 1881 4509 to 4548 4938 to 5050 5848 to 6038 6042 to 6145 9100 to 9117 9629 to 9737 10389 to 10398 11384 to 11514 12112 to 12300 12704 to 12716 13040 to 13184 14503 to 14532 15510 to 15563A 15791 to 15797 15859 to 15867 16403 to 16545 16579 to 16730 16827 to 16899 17139 to 17234 17288 to 17327 18275to18433A

## ర్యాలిసహకార స్టోర్సు డైరెక్టర్ల ఎన్నిక

ర్యాలి, జనవరి 2

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా ర్యాలిలో ఎన్నిక సర్వేంట్సు కమ్యూనిటీ సహకార స్టోర్సు లిమిటెడ్‌కు డిసెంబరు 28 వ తేదీన ఎన్నికలు జరిగాయి.

శ్రీయుతులు యార్లగడ్డి వాసుదేవరావు అధ్యక్షులుగా, డాక్టరు వి. రామారావు ఉపాధ్యక్షులుగా, వి. వి. నరసింహారావు కార్యదర్శిగా, మిగిలిన సభ్యులుగా ముగ్గురు కోరారుగా, 13 మంది డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.


# కడియం

ఆదివారం జనవరి 4

శక 1891 ★ పుష్య 14

### విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 8.00 వందేమాతరం, భక్తి గీతం, ప్రసారవిశేషాలు: 8.10 భక్తిరంజని; సూర్యుడు: 6.40 ఆం. వా: 8.46 సూర్యుడు; 6.50 ఫొంగల్ పండుగ: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - సీనియర్లు; 7.30 'ఆకాశవాణి'; 7.45 హిందీ వార్తలు; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 బొమ్మరిల్లు; 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 పంజకి పాటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 ఎస్. ఆర్. మాచికాసాన్: 3.00 హైదరాబాదు: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 చిత్ర తరంగిణి: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 హరికథ: 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 హరికథ: 7.00 తె. వా: 7.15 పంట సీమలు: 7.45 హైదరాబాదు: 8.15 చిత్ర తరంగిణి: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 హైదరాబాదు: 10.00 అధ్యాత్మరామాయణ కీర్తనలు: 10.30 ఆం. వా: 9.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.25 పంచదేవతార్చన: 6.30 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 ఆకాశవాణి 7.45 ప్రతిభా మంచి శ్రోతల గీతాలు: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ద్వారం వెంకట స్వామినాయుడు: వయొలిన్: 8.30 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, చిత్రసీమ: 2.15 వాలిపోరు: 3.00 పంచ్ పత్ర శబ్దచిత్రం: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు. 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ఇద్దరూ వార్తలు (హైదరాబాద్, కడపలుమాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె. వా: 7.15 ఫైనుసుడు: 7.30 లలితసంగీతం: 7.45 తమిళవారతి: 8.15 ప్రసంగం; 8.25 ఈ సూపత్ర పాటలు: 8.30 మీరు కోరిన పాటలు: 8.45 హిం. వా: (కడప - విశాఖపట్టణాలు మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 రాగం, తానం, పల్లవి: 10.00 వి. వరె: 103.0 ఆం. వా: 10.3 వాతావరణ సూచన: జనగణ మన ప్రసార సమాప్తి.

### కడప

338.3 మీ. (900 కిలో సై.)

సాం 6.55 నుండి రాత్రి 10.35 వరకు

### విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)

సాం 6.55 నుండి రాత్రి 10.35 వరకు

### హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 పంచదేవతార్చన: 6.40 ఆం. వా: 6.45 సుగం సంగీత్: 7.00 ఆకాశవాణి హెడ్‌న్యూస్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రమంజరి: 2.10 ఆ. వా: 2.20 సుగం సంగీత్: 2.30 బిద్యోంకేతిమ్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 సర్వం: తదంత కార్యక్రమం (హిందీ): 8.30 విజిల్ ఫిమర్: వీకార్: 8.45 హిం. వా: 9.00 చిత్రమంజరి: 9.15 ఇద్దరూ కార్యక్రమం: 10.00 సాయంత్ర సంగీతం: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

### ముంబాయి - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 పంచదేవతార్చన, మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 ఆంజనీ గీతం: 7.30 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

మధ్యాహ్నం: 1.00 వాద్యాత్మ సంగీతం: 1.30 ఆం. వా: 1.40 వాద్యగోష్టి: 1.50 తె. వా: 2.00 ఆకాశ భారత నాటక కార్యక్రమం: 3.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం గంటకు 6.30 నుండి 8.05 వరకు రాత్రి 7.15 నుండి 8.00 వరకు 60.38 మీటర్లపై గూడా

6.30 పాశ్చాత్య సంగీతం: 6.00 ఆం. వా: 6.05 మాలిక శెహనాయ్: 7.00 తె. వా: 7.15 పెర్సిక్: 7.30 గీతమాలిక: 8.00 రంగమణి విజయరాఘవన్: 8.30 యు. ఎస్. ప్రసంగాలు: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 స్పోర్ట్‌లెట్: 9.30 కరెంట్ అఫైర్స్: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన - జనగణ మన - సమాప్తి.


# ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

## (అక్టోబరు) 69

## ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంతము

### ప్రయివేటు అభ్యర్థులు

29 43 65 66 70 71 79 103 11 32 48 52 56 58A 60 72 73 84A 98 203 14 15 17 18 19 48 57 58 67 68 70 71 79 80 82 84 90 94 303 08 10 12 13 14 to 21 24 31 32 33 35 38 39 41 43 45 47 49 51 53 57 58 59

364 65 66 70 72 73 74 78 82 85 86 87 89 90 92 to 99 401 to 06 10 12 to 15 17 19 20 23 25 30 33 37 38 40 41 43 44 46 to 49 51 52 55 to 60 63 68 70 to 75 79 80 82 83 87 88A 89 534 37 43 46 50 54 56 57 62 65 68 71 73 592

1010 11 13 15 18 19 20 22 24 to27 29 30 33 38 40 41 44 51 53 57 1061

1053 93 95 98 1103 12 13 14 1119

1120 32 41 57 60 69 74 78 85 87 91.1204 11 12 22 29 41 43 52 56 62 to 70 72 74 75 76 79 81 82 83 87 89 to 93 96 97 98 1300 1302 609 10 16 19 23 33 34 38 39 45 56 58 59 62 74 76 79 85 704 24 30 36 47 48 49 57 59 66 74 78 806 08 09 14 16 17 21to25 27 to35 37to43 48 49 51 53 54 56 60 63 64 66to69 73 74 76 77 878

907 09 16to21

937 38 42 50 59 61 67 70 72 77 89 90 96 1003 04 05 07 09

1335 37 38 47 to 50 54 58 59 60 62 65 66 67 71 73 74 77 89 97 98 99 1402 04 11 13 16 20 23 40 41 45 47 57 60 62 67 75 76 77 82 84 85 91 94 97 1503 23 25 26 28 30 33 38 40 41 42 46 47 51 54 55 59 64 65 67 68 69 72 74 to 77 81 82 83 86 89 90 92 98 1601 to 11 13 to 16 18to 24 26 27 29 31 32 35 37 39 40 45 47 51 53 57 58 to 61 63 65 66 67 68 69 70 71 73 75 76 77 78 81 82 84 85 86 88 90 91 93 95 96 to 1704 05 to11 14 17 18 19 21 to 32 34 to 37 39 39A 1744

1925 27 28 29 35 38 48 49 67 70to 73 77 81 82 86 87 92 95 2004 17 18 20 23 to 29 32 34 39 40 41 64 65 72 76 78 79 to82 93 94 96 97 99 2105 08 to 19 21 22 25 28to31 40 41 43 46 54 56 70 78 96 2201 03 10 11 13 15 17 18 26 28 29 31 32 34 to 37 39 42 43 45 47 67 69 70 74 77 80 85 304 07 18to21 23 28

2336 40 41 54to61 63to69 73 75 77 78 79 81 85 to 89 91 to 93 400 to 05 10 11 12 14 16to 19 23 25 26 27 29 30 32 to 38 40 to 42 44 to 51 53 55 to 61 63 64 67 to 70 72 73 75 78 80 to 83 86 87 88 90 A 91 to 97 99 502 04 05 07 09 11 to 17 67 83 84 96 2603 11 17 27 30 33 34 38 41 61 62 65 65

2670 71 75 83 88 90 91 702 12 22 23 24 29 55 58 64 65 66 78 97 98 802 04 05 06 12 13 15 16 18to21 23 28 29 30 33to38 40 45 46 52 53 54 56 57 59 61 64 65 67 71 73 75 76 78 80 81 82 84 93 96 99 901 03 05 07 08 10 11 70 71 74 81 84 85

3015 21 21A 22

34 36 43 48 52 54 56 57 58 63 64 65 70 73 75to77 101 04 25 27 37 40 41 44 45 to 48 50 55 61 63 64 66 69 70 73 74 7o to 79 84 88 89 94 95 96 98 210 12 16 20 21 23 27 30 42 43 51 52 54 55 57 59 63 73 75 88 89 95 302 07 17 30 40 43 49 50 54 56 62 64 65 66 69 71 72 73

3383 84 85 87 89 97 99 400 to04 10 11 16 17 20 24to28 30to 35 38 39 40 42to45 47 48 50 51 52 55 to 59 63 64 66 67 71 74 75 76 77 79 81 84 86 89 92 93 94 96 97 98 501 02 04 to 06 08 11 12 15 16 18 20 21 23 24 27 28 32 33 34 36 to39 41 43 44 46 47 48 50 to 59 62 67 70 73 74 76 81 to 87 90 92 94 96 99 603 05 09 12 13 20 21 23 25 26 28 30 to 35 37 38 44 45 47 49 51 54 57 to 61 63 67 to 69 80 85 86 88 89 96 99 700 01 03 05 08 09 12 to 18 23 26 27 29 to 32 34 37 41 42

3305 29 52 56 99 901 06 15 19 22 29 36 38 54 55 56 58 82 83 85 87 89 90 93 98 99 to 4003 07 08 to 13 15 16 4058

4034 93 94 96 97 103 13 18 19 35 37 38 41 46 48 52 63 64 83 96 204 09 to 14 16 17

24 26 27 41 45 46 51 59 69 92 96 305 09 17 18 25 26 27 29 31 33 34 35 37 to 43 47 49 50 73 76 79 82 83 85to 93 96 97 98 404 07 13 14 15 19 22 23 24 26 29 31 to 35 38 44 54 55 62 65 to63 72 73 75 to 79 82 84 to 88 90 94 95 99 500 01 to 05 07 08

4651 53 54 56 57 62 95 96 97 703 09 11 19 21 31 39 40 63 70 71 73 75 76 80 803 04 10 16 18 24 28 29 31 36 37 39 40 46 51 52 72

4920 23 25

5500 04to07 37to42 45 to 50 53 54 55 61 66 to 70 72 78 80 81 83 to86 88 91 95

5613 15 18 24 29 31 32 33 36 37 37A 42 43 44 46 48 53 54 57 59 to63 65 66 67 78 83 84 85 90

5711 14 37 54 57 61 64 69 to72 78 79 82 83 84 86 88 90 91 97 99 804 05 07 09 12 17 21 43

6040 135 137

6146 50 52 53 58 59 60 62 63 67 to 74 76 79 80 81 84 85 86 87 90 91 93 94 98

6279 80 83 86 87 88 90 91 92 94 300 04 07 11 12 14 23 28 32 36 39 40 41 43 45 to 48 52 55 56 57 53 60 62 64 65 67 69 72 73 74 77 79 81 82 84 85 86 87 88 90 412 21 29 34

40 44 45 47 52 55 61 71 79 83 84 96 501 09 10 15 21 27

40 41 48 50 51 59 64 65 69 75 76 80 83 86 87 88 96 99 601 05 10 12 13 14 18 24 26 27 30 to 39 41 42 44 45 46 47 50 51 53 54 55 59 to 62 65 66 68 69 70 72 73 74 76 77 80 81 82 87 91 93 94 95 97 99 700 to 03 07 to 10 12 13 16 17 34 35 44 45 57 59 67 68 71 72 75 80 84 86 87 88 90 92

6811 29 37 42 49 71 72 74 78 79 80 81 84 86

6904 05 07 21 22 23 26 33 34 45to48 51 53 54 57 61 66 78 81 83 84 89 90 92 93

7002 04 06 08 10 15 20 21 37 44 50 55 60 64 70 79 86 87 113 14 15 19 21 23 25 26 30 31 32 34 36 40 41 42 45 46 50 50A 51 53 54 72 75 79 80 81 83 94 96 97 98 99 200 03to09 11 15 16 18 19 to 24 27 to 30 32to34 37 39 42 44 48 49 52 55to59 61 62 65 66 69 70 73 77 78 79 81 82

88 96 98 307 20 28 34 38 39 42 44 54 56 to 61 64 72 77 86 91 93 96 97 403 12 13 14 24 27 28 31 37 41 46 47 50 60 to 63 65 66 69 70 73 76 80 83 86 88 91 92 95 96 98 502 05 10 11 14 to 17 20 21 24 27 32 33 50 77

20146 A

20173

20190A 91 92A 96 98 99 200 201 202

29 38 41 50 53 55to63 70 73 75 76 78 90

300 02 08 15

31 33 34 37 49

79 87 88 91 95 405 25 31 39 47 54 55 56

89 90 91

